# ఉపాధ్యాయ సాధికారకత

1. ఓ దేశం సామర్థ్యాలు ఎవరి చేత ఆవిష్కృతమవుతాయి?

జ. ఉపాధ్యాయునిచే

2. స్వశక్తి మీద నమ్మకంతో తనకు తాను నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని ఏమంటారు?

జ. సాధికారత

3. సాధికారతను ఆంగ్లంలో ఏమంటారు?

జ. Empowerment

4. బోధనోపకరణ పనిముట్లు ఏ పథకం ద్వారా ఉపాధ్యాయులకు లభించిన సాధికారత?

జ. OBB

5. పాఠశాలలకు కావల్సిన భౌతిక సదుపాయాలు సమకూర్చడం వల్ల విద్యార్థుల అవసరాలు తీర్చడం దేని ద్వారా ఉపాధ్యాయులకు లభించిన సాధికారత?

జ. SSA

6. EGS అంటే?

జ. Education Guarantee Scheme

7. బ్రిడ్జి కోర్సులు, మళ్లీ బడికి పథకాల ద్వారా వచ్చిన పిల్లలు ప్రత్యేక శిక్షణ ద్వారా పాఠశాలకు వస్తారు. దీనికి సంబంధించిన పథకం?

జ. EGS

8. పిల్లలకు పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం అందించడం, పిల్లల నమోదు, హాజరు పెంచడం ఏ పథకంలో భాగం ?

జ. మధ్యాహ్న భోజన పథకం

9. ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడానికి భారత ప్రభుత్వం బ్రిటన్ సహకారంతో రూపొందించిన పథకం?

జ. APPEP

10. APPEP మొదటి దశ ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?

జ. 1983

11. ప్రాథమిక విద్యలో నాణ్యత పెంచడానికి APPEP ప్రవేశపెట్టిన సూత్రాలు?

జ. 6 (ఆరు సూత్రాలు)

12. CABE మార్గదర్శక సూత్రాల ప్రకారం రూపొందించిన దేశీయ పథకం?

జ. DPEP

13. గణిత పరిజ్ఞానం, మిగిలిన ఇతర సామర్థ్యాలను 40 శాతం పెంచాలనేది ఏ ప్రాథమిక విద్యా పథకం లక్ష్యం?

జ. DPEP

14. C.C.R.T అంటే?

జ. సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ సెంటర్

15. C.C.R.T ఏర్పడిన సంవత్సరం?

జ. 1979

16. విద్యను సంస్కృతికి అనుసంధానం చేసి సంస్కృతి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసేది?

జ. C.C.R.T (కేంద్ర సాంస్కృతిక వనరుల కేంద్రం)

17. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో ఆరోగ్య విద్యను ప్రవేశపెట్టిన సంవత్సరం ?

జ. 1992-93

18. A.P.S.H.E.P అంటే?

జ. Andhra Pradesh School Health Education Programme

19. S.I.E.T అంటే?

జ. State Institute of Eudcational Technology

20. S.I.E.T ఏర్పడిన సంవత్సరం?

జ. 1985

21. S.I.E.T ప్రాథమిక పాఠశాల విద్యార్థుల వయసు?

జ. 5 -11 సంవత్సరం

22. టెలిస్కూల్ పేరిట విద్యా కార్యక్రమాలు ప్రసారం చేస్తున్న సమయం?

జ. ఉదయం 9.45-10.30 వరకు

23. ఉపాధ్యాయ వృత్తి అభివృద్ధికి తోడ్పడేది?

జ. పరస్పర ఆలోచనల మార్పు (Action Research)

24. ఉపాధ్యాయ సాధికారతను ప్రభావితం చేసే అంశాలు?

జ. నాలుగు

25. విద్యార్థి మంచి అభ్యసనానుభవాలు పొందాలంటే ఉపాధ్యాయుడు అందించాల్సింది?

జ. సమర్థవంతమైన బోధన

26. CIEFL ను ప్రస్తుతం ఈ విధంగా పిలుస్తున్నారు?

జ. EFLU

27. NCERT స్థాపించిన సంవత్సరం?

జ. 1961

28. ఇతరుల మెప్పు కోసం చేసే పనిని ఏమంటారు?

జ. బాహ్య ప్రేరణ

29. ఉపాధ్యాయుడు-ప్రధానోపాధ్యాయుడిగా పదవి పొందడం అతనిలో కల్గించేది?

జ. ప్రేరణ

30. ఉపాధ్యాయుల్లో వృత్తి పట్ల నిబద్ధత పెంపొందించాలంటే వేటి ద్వారా వారిని ప్రోత్సహించాలి?

జ. పురస్కారాలు

31. N.C.T.E అంటే?

జ. National Council for Teacher Education

32. జాతీయ ఉపాధ్యాయ విద్యా పరిషత్తు ఏర్పడిన సంవత్సరం?

జ. 1973

33. ఉపాధ్యాయ శిక్షణా సంస్థలకు, అనుమతిని, గుర్తింపు ఇచ్చేది?

జ. NCTE

34. NIEPA అంటే?

జ. National Institute of Educational Planning and Administration

35. విద్యా ప్రణాళికలో, పాలనలో అనువర్తిత పరిశోధనను పెంపొందించడం కోసం ఏర్పాటు చేసింది?

జ. NIEPA

36. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (HRD) విద్యా విభాగంలో విద్యకు సంబంధించిన శాఖ?

జ. NCERT

37. పాఠశాల విద్యా స్థాయికి సంబంధించిన విద్యా అధ్యయనాలు, పరిశోధనలు, సర్వేలు నిర్వహించేది?

జ. NCERT

38. CIET అంటే?

జ. Central Institute of Educational Technology

39. CIET ఏర్పడిన సంవత్సరం?

జ. 1962

SAKSHI

40. రేడియో కార్యక్రమాల నిర్మాణంలో, పరికరాల నిర్వహణ వినియోగించడంలో ప్రాధాన్యత ఇచ్చేది?

జ. C.I.E.T

41. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే సంస్థ?

జ. SCERT

42. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో సైన్స్ ఫెయిర్‌లు నిర్వహించేది?

జ. SCERT

43. దృశ్య, శ్రవణ పరికరాల తయారీకై ఉపాధ్యాయులకు తగిన శిక్షణ ఇచ్చే సంస్థ?

జ. SCERT

44. డీఈడీ కోర్సును ప్రవేశపెట్టి ప్రాథమిక విద్యను పటిష్టం చేయడానికి విద్యను అందజేసే సంస్థ?

జ. DIET

45. 'స్కూల్ కాంప్లెక్స్' అనే భావన ఏ విద్య కమిషన్ నివేదిక నుంచి ఆవిర్భవించింది?

జ. కొఠారి కమిషన్

46. ఉపాధ్యాయులందరు కలిసి ప్రతి ఒక్క పాఠశాల అభివృద్ధి సాధించేందుకు ప్రణాళికలు వేయడమే?

జ. స్కూల్ కాంప్లెక్స్

47. విద్యా వనరుల కేంద్రాలను ఏర్పాటు చేసిన సంవత్సరం?

జ. 1987-89

48. ప్రత్యేకంగా స్త్రీల అక్షరాస్యత అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థ?

జ. రాష్ట్ర వనరుల కేంద్రం

49. RIE అంటే?

జ. Regional Institute of Education

50. South India లో RIE కేంద్రం?

జ. మైసూర్

51. MRC అంటే?

జ. Mandal Resource Centre

52. గుణాత్మక విద్యను అందజేయడానికి మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చే సంస్థ?

జ. మండల వనరుల కేంద్రం (MRC)

53. విద్యార్థి పూర్తి వివరాలు నమోదు చేసే రిజిస్టర్?

జ. ప్రవేశ-నిష్క్రమణ రిజిస్టర్

SAKSHI

54. పాఠశాల పని చేసిన రోజులు, విద్యార్థులు హాజరైన రోజులు, బడి మానివేసిన రోజులు తెలిపే రికార్డ్?

జ. విద్యార్థుల హాజరుపట్టీ

55. విద్యా సంవత్సరం ప్రారంభంలో ఏర్పరిచే రికార్డ్?

జ. పాఠశాల క్యాలెండర్

56. పాఠశాల స్థాపించిన సంవత్సరం, సాధించిన విజయాలు, జరిగిన ముఖ్య సంఘటనలు నమోదు చేసే రిజిస్టర్?

జ. లాగ్ బుక్

57. పాఠశాల ఖర్చులు, విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌లు నమోదు చేసే రిజిస్టర్?

జ. క్యాష్ బుక్

58. విద్యార్థి భౌతిక, మానసిక, సాంఘిక, నైతిక, మనోవైజ్ఞానిక విషయాలను నమోదు చేసేది?

జ. క్యుములేటివ్ రికార్డ్

59. పాఠశాలలో రికార్డ్‌ల నిర్వహణకు బాధ్యత వహించేవారు?

జ. ప్రధానోపాధ్యాయుడు

60. రేడియో ప్రసారాలు మొదటి సారిగా బ్రిటిష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ (BBC) ద్వారా ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

జ. 1920

61. ప్రాథమిక పాఠశాలలో ఉండాల్సిన కనీస విద్యార్థుల సంఖ్య?

జ. 20

62. బోధనాభ్యసన పరికరాల ప్రదర్శన, ప్రశ్నపత్రాల తయారీకి శిక్షణ ఇచ్చే కేంద్రం?

జ. MRC

63. తరగతి కాలక్రమ పట్టిక దేనికి సంబంధించింది?

జ. విద్యా సంబంధమైంది

64. ఉపాధ్యాయుల క్యాజువల్ లీవ్ రిజిస్టర్ దేనికి సంబంధించింది?

జ. ఉత్తర ప్రత్యుత్తరాల రిజిస్టర్

65. మన దేశంలో మొట్టమొదటి ఓపెన్ యూనివర్సిటీ ప్రారంభించిన రాష్ట్రం?

జ. ఆంధ్రప్రదేశ్

66. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రతి సంవత్సరం ఇచ్చే ఆర్జిత సెలవుల సంఖ్య?

జ. 6 (ఆరు)